
# శ్రీమధుర్ జీ
# చిరుద్యోగి



గణ గణ గణ గణ...

''మండల ప్రాథమిక పాఠశాల! గంట మ్రోగింది. అంతవరకు బడి ముందు ఆడుకుంటున్న పిల్లలు బిల బిలమంటూ ఎవరి తరగతి గదుల్లోకి వారు పరుగులెత్తారు.

సత్యం మాస్టారు అటెండెన్సు రిజిష్టరులో సంతకం చేసి తన ఒకటవ తరగతి గదికేసి నడిచారు నిర్లిప్తంగా. ఉదయం నుండి సత్యం మనసు కల్లోల కడలిలా అస్థిమితంగా ఉంది. గుండెలో ఏదో తెలియని గుబులు. ఉదయం పోస్ట్‌మాన్ అందించిన రెండు ఉత్తరాలు రెండు తుపాకీ గుళ్ళుగా మారి సత్యం గుండెల్ని సూటిగా తాకాయి. ఒకటి... సత్యం మామగారి నుంచి... వెంటనే అమ్మాయిని కాపురానికి తీసుకెళ్ళమని. పాపం సత్యానికి మాత్రం లేదూ... తన భార్యను కాపురానికి తీసుకువచ్చి హాయిగా గువ్వపిట్టల్లా ఒకరిగుండెల్లో మరొకరు ఒదిగిపోతూ కమ్మగా కాపురం చెయ్యాలని. కానీ... పరిస్థితులు అనుకూలించవద్దూ...?!

రెండవ ఉత్తరం తండ్రి నారాయణ దగ్గర నుంచి. ఆ ఉత్తరంలో విశేషాలేమీ లేవు... అమ్మ అనారోగ్యం, మందులు, డాక్టరు ఫీజులు... పొలాల ఖర్చులకు పెట్టుబడులు... పైరులకు ఎరువులు, పురుగు మందులకు డబ్బులు... వెరసి ఉత్తర సారాంశము వెంటనే ఓ రెండొందలు పంపమని. ఆ ఉత్తరంలో ఒక్క అక్షరమూ అబద్ధం లేదు. తండ్రి నారాయణ రెక్కలు ముక్కలు చేసుకునే ఒక్క రైతన్నే తప్ప... పదులూ, వందలు జులాయిగా తగలేసే దుబారా మనిషి కాదని సత్యానికి తెలుసు. నిజమే! తండ్రి చాలా ఇబ్బందుల్లో ఉన్నాడు.

12-3



## పర్యాయపదం

సంజయ్ దత్, స్కాండల్ ఒకదాని కొకటి పర్యాయపదాలు అయి కూచున్నాయి. డ్రగ్స్, డ్రింక్స్, భార్యతో విడాకులు, ఎకె ఫిఫ్టీసిక్స్ కలిగి ఉన్నాడనే ఆరోపణతో జైలుపాలు, విడుదలకావడం ఇన్ని ఉన్నా సంజయ్ దత్‌కు క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. హాట్‌మోడల్ ఐశ్వర్యరాయ్ సంజయ్ కలిసి ఓ హోటల్ దగ్గర ఉన్నప్పుడు దాదాపు నాలుగువేల మంది అతని అభిమానులు గుమిగూడి సంజయ్‌ని చూడాలని నినాదాలు ఇచ్చేసరికి సంజయ్ ఆ హోటల్ బాల్కనీకి వెళ్ళి హాయ్ అంటూ చేయి ఊపేసి వచ్చాట్ట. సంజయ్ నిజ జీవితంలోగానీ, తెరమీద గానీ ఖల్ నాయక్ అయినా అతని అభిమానులకు అదేం పట్టనట్టు మాట.

కొడుకుగా... అందులోనూ ఉద్యోగం వెలగబెడుతున్న కొడుకుగా కష్టాల్లోనున్న తండ్రికి చేతనయినంత సాయం చెయ్యాల్సిందే. పాపం... సత్యానికీ చెయ్యాలనే ఉంది... కానీ... పరిస్థితులు అనుకూలించ వద్దూ...?!

ఒకటవ తరగతి గదిలో పిల్లలు గోలగోలగా అరుస్తున్నారు. అంతా కోలాహలంగా, ఆనంద తరంగంలా ఉంది తరగతి గది.

'ఒరేయ్ చిన్న సారొస్తున్నాడు... చిన్న సారొస్తున్నాడు...' అల్లరి చేస్తున్న పిల్లలు సత్యం మాష్టారి రాక గురించి ఒకరొకరు హెచ్చరించు కుంటున్నారు.

'చిన్న సారు' అన్న మాటకు సత్యం మనసు చివుక్కుమంది. కానీ క్షణాల్లో సర్దుకున్నాడు. 'నిజమే... పిల్లలంటున్న మాటకు నేనెందుకు బాధపడాలి. ఎలాగూ నేను చిన్నసారునే కదా!...' బాధపడుతున్న మనసును సముదాయించు కోవడానికి ప్రయత్నించాడు.

అవును. చిన్నసారు, ఆ పాఠశాల విద్యార్థులు సత్యం మాష్టారికి పెట్టిన పేరు యధాక్షర సత్యం. ఘనత వహించిన ప్రభుత్వము వారు ఆ ఉపాధ్యాయునికి ప్రత్యేకంగా నామకరణం చేశారు. ఇతర అధ్యాపకుల నుండి వేరు చేసి అతన్నొక ప్రత్యేక వ్యక్తిగా పరిగణించారు. పాఠశాల పిల్లలకు 'చిన్నసారు', ప్రభుత్వంవారికి 'ప్రత్యేకోపాధ్యాయుడు', కేవలం పేరేకాదు... జీతమూ ప్రత్యేకంగానే ఏర్పాటు చేశారు. ఘనత వహించిన ప్రభుత్వానికి ఏ అధికార మహాశయులు సెలవిచ్చారో కాని... ప్రత్యేక ఉపాధ్యాయుల జీతం కేవలం మూడు వందల తొంభై ఎనిమిదిగా నిర్ణయించింది.

నాలుగు వందలు కాదు... ఖచ్చితంగా మూడు వందల తొంభై ఎనిమిదే!

సత్యం మాష్టారు తరగతి గదిలో అడుగు పెట్టాడు. 'గుడ్ మార్నింగ్ సార్' పిల్లలందరూ లేచి నిలబడి మాష్టారుకు నమస్తే చెప్పారు.

'గుడ్ మార్నింగ్...' కూర్చోండ్రా...' పిల్లలంతా కూర్చున్నారు.

సత్యం మాష్టారు అటెండెన్స్ వేసి... క్రమంగా పాఠం చెప్పటంలో లీనమై పోయ్యాడు. పిల్లల చదువుసంధ్యల్లో పడి... తన మనసును తొలుస్తున్న ఉత్తరాలు గురించి తాత్కాలికంగా మరిచి పోయ్యాడు. సత్యం మాష్టారు క్లాసంటే పిల్లలకు చెప్పలేనంత ఇష్టం. కారణం... ఎవర్నీ కొట్టడు, తిట్టడు. పైగా ప్రేమగా బుజ్జగించి మరీ చెబుతాడు పాఠాలు. ఇక కథలు సరే సరే... పిల్లలకు కావలసినన్ని.

అందుకే ఆ పాఠశాలకు వచ్చిన ఆరునెలల్లోనే సత్యం మాష్టారు ఇటు విద్యార్థుల్లోనూ అటు తల్లిదండ్రులలోనూ మంచి పేరు సంపాదించారు. సత్యం మాష్టారి సేవలను పిల్లలూ, పెద్దలూ గుర్తించినా ప్రభుత్వం వారు గుర్తించరేం...?!

సత్యం ఎం.ఏ చదివాడు. ఆ తర్వాత బి. ఇడీ చేశాడు. చదువు పూర్తయిన తర్వాత కనిపించిన ప్రతి ఉద్యోగానికి దరఖాస్తు చేశాడు. వచ్చిన ప్రతి ఇంటర్వ్యూకూ హాజరయ్యాడు. రిజర్వేషన్లు, దక్షిణాయణాలు, ఉత్తరాయణాలు... సామాన్యులకు ఉద్యోగాలను గగన కుసుమాలుగా మార్చేశాయి. తండ్రి నారాయణ ఎన్నో ఆశలతో, ఊహలతో అష్ట కష్టాలు పడి కొడుకును చదివించాడు. కొడుకు మంచి చదువు చదివి, పెద్ద ఉద్యోగం చేసి, రెండు చేతులా సంపాదించి ఈ కుటుంబాన్ని, వృద్ధాప్యంలో తనను... ఆదుకోకపోతాడా అన్నదే నారాయణ ఆశ.

నారాయణ ఆశలకు అర్థం ఉంది, తండ్రిగా నారాయణ ఆకాంక్షలకు ఓ పునాది ఉంది. కానీ... సత్యం తండ్రి ఆశలనూ, ఆకాంక్షలనూ నెరవేర్చ గలడా? ఆ బీద తండ్రి మనసుకు న్యాయం చేకూర్చ గలడా?

నిరుద్యోగిగా సత్యం అనుభవం రెండు సంవత్సరాలను దాటి మూడవ సంవత్సరంలోకి ప్రవేశించింది. ఉద్యోగాన్వేషణ ఎండమావుల వేటగా పరిణామం చెందింది. మునిసిపాలిటీలు, జిల్లా పరిషత్తులు, ప్రైవేట్ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలూ... ఎందులోనూ సత్యానికి ఏ ఉద్యోగమూ రాలేదు. పాపం... సత్యం సాధ్యమయినంత వరకు... తన ఉద్యోగం కొరకు ఆశతో, ఆర్తితో ఎదురుతెన్నులు చూసే తన తండ్రికి ఎదురు పడకుండా తప్పించుకుని, తలవంచుకొని... శాపగ్రస్తునిలా, వేదాంతిలా నిర్వికారంగా, నిర్లిప్తంగా బ్రతుకీడుస్తున్నాడు.

సత్యం..., ఒక వ్యక్తికాదు.

ఈ దేశంలోని లక్షలాది నిరుద్యోగ యువకులకు ప్రతీక.

ఉపాధ్యాయ ఉద్యోగాల మీద ఆశతో టి.టి.సి, బి.ఇ.డి, యం.ఇ.డీలు చదివిన నిరుద్యోగ ఉపాధ్యాయుల సంఖ్య కూడా కాలంతో పాటు గణనీయంగా పెరిగింది. వారందరి హృదయాలలో... ఉపాధ్యాయ నియామాకాలను కావాలని తాత్సారం చేస్తున్న ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి జ్వాలలు భగ్గుమన్నాయి. అదునుకోసం కాచుకున్న ప్రతి పక్షాలు సమస్యను 'రాజకీయం' చెయ్యటానికి సిద్ధమయ్యాయి. నిరుద్యోగ ఉపాధ్యాయులలోని అసంతృప్తి జ్వాలలను సరిక ఉపేక్షిస్తే... అవి పెనుమంటలుగా మారి తమ ప్రభుత్వాన్నే మసి చెయ్యగలవని భావించిన పాలకులు కళ్ళు తెరిచారు. అధికారులతో మంతనాలు చేశారు. మంత్రులు మంత్రాంగాలూ చేశారు. అందరూ ఒక్క విషయంలో మాత్రం స్పష్టంగా ఏకీభవించారు. వెంటనే నిరుద్యోగుల హృదయాల్లో రగులుకుంటున్న అగ్ని జ్వాలల మీద చన్నీళ్ళు చల్లాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

అదిగో... అప్పుడు ప్రభుత్వం మస్తిష్కంలో ఓ మెరుపు మెరిసింది.

ఆ మెరుపు పేరు 'ప్రత్యేక ఉపాధ్యాయుడు'!

ఆ ఉద్యోగికి జీతం మూడు వందల తొంభై ఎనిమిది...

మొత్తం ఖాళీల సంఖ్య ఇరవై ఒక్కవేలు...

అంతే! ఖాళీల సంఖ్యను చూసి ఆనందం కలిగినా... జీతంలోని అంకెలను చూసి నిరుద్యోగ ఉపాధ్యాయుల గుండెలు గుభిల్లుమన్నాయి. గుప్పెడు రూకలతో పిడికెడైనా మాకలు రాని ఈ రోజుల్లో... ఆ జీతంతో ఓ కుటుంబ బ్రతుకు వెళ్ళదీయుట మంటే మాటలా!

నిరుద్యోగ ఉపాధ్యాయుల హృదయాలలోని

## ●○ జనారణ్యంలోకి పునరాగమనం



బందిపోటు మహారాణి స్వేచ్ఛా ప్రపంచంలోకి అడుగిడింది. అయితే ఆమెను కేన్సర్ చుట్టుముట్టింది. 11 ఏళ్ళ కారాగారవాసం అనంతరం 37 ఏళ్ళ ఫూలన్ సుప్రీంకోర్టు ప్రసాదించిన పెరోల్ మీద విడుదల కావడంతో ఒక చీకటి ప్రపంచంలో నుండి మరో జనారణ్య ఊబిలోకి ప్రవేశించినట్లయింది. 70కి పైగా నేరాలుచేసి, స్వచ్ఛందంగా లొంగిపోయిన ఫూలన్ 'ప్రభుత్వమే తన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోయిందని' స్పష్టీకరించింది. పురుషస్వామ్యం రాజ్యమేలుతున్న ఈ సమాజంలో మహిళకు కనీస వ్యక్తిత్వం ఉండటానికైనా అవకాశం ఎక్కడుందని నిలదీసి ప్రశ్నిస్తోంది.

ఇరవైయేళ్ళ ప్రాయంలోనే, తన కుటుంబానికి తీరని అన్యాయం జరగగా తుపాకీ చేతబట్టిన ఫూలన్ మహిషాసురమర్దనిలా వ్యవహరించింది. విచక్షణ చూపడం అవివేకం, అసమర్థత కాగలదని నిర్ణయించుకున్నది. 1981, ఫిబ్రవరి 14వ తేదీన కాన్పూర్‌లోని బహమాయి నదీ తీరంలో 20 మంది ఠాకూర్లను ఏకబిగిన యమపురికి పంపించడంతో ఫూలన్ గాథాలహరి క్లైమాక్స్ చేరుకున్నది. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉండాలన్నదే ఫూలన్ ఆలోచన! ○●

అసంతృప్తిని, ఆలోచనలను పసిగట్టింది ప్రభుత్వం. వెంటనే తన ఉదార హృదయ వైశాల్యాన్ని మరునాటి పత్రికల నిండా ప్రముఖంగా ప్రకటించింది. 'ఈ జీతం కేవలం తాత్కాలికమే... క్రమంగా అందరు ఉపాధ్యాయులను పూర్తి జీతంతో రెగ్యులర్ చేస్తామని'...

'హమ్మయ్య'... నిరుద్యోగ ఉపాధ్యాయులు తృప్తిగా నిట్టూర్చారు.

వేలాదిమందితో పాటు సత్యంకూడా 'ప్రత్యేక ఉపాధ్యాయ' ఉద్యోగాలకు దరఖాస్తు చేశాడు. వ్రాత పరీక్షలు, ఇంటర్వ్యూల తతంగమూ జరిపి ఉద్యోగం ఇచ్చారు... ఎక్కడో నూటాయాభై కిలోమీటర్ల దూరంలో ఓ మండల ప్రాథమిక పాఠశాలలో 'ప్రత్యేక ఉపాధ్యాయునిగా'

సత్యం తండ్రి కళ్ళు ఇన్నేళ్ళకు ఆనందంగా మెరిశాయి... తన ఆశ నెరవేర బోతున్నందుకు, తన కలలు కల్లలుగానందుకు.

'ఒరే సత్తెం... టీచరు పనటకదా... జీతం ఎంతిస్తారురా...'.

సత్యం గుండెలు ఝల్లుమన్నాయి. అయినా తప్పదు... చెప్పక తప్పించుకోలేడు. తప్పు చేసిన వాడిలా తలవంచుకుని తనకు రాబోయే జీతం చెప్పాడు.

'ఆ!... అదేంట్రా... అంత తక్కువ జీతమా?...'

నారాయణకు ఆశ్చర్యంగా ఉంది. ధరలు మండిపోతున్న ఈ రోజుల్లో అంత తక్కువ జీతంగల ప్రభుత్వోద్యోగులుంటారన్న వింత విషయాన్ని నారాయణ ఊహించలేక పోతున్నాడు.

స్పెషల్ టీచర్‌గా ప్రాథమిక పాఠశాలలో చేరాడు సత్యం. చేరిన రోజే జీవితంలో మరిచిపోలేని అవమానం ఎదురైంది సత్యానికి.

'రావయ్యా రా... నిన్ను నీ తరగతి పిల్లలకు పరిచయం చేస్తాను...' హెడ్మాస్టర్ రాఘవరెడ్డి సత్యాన్ని ఒకటవ తరగతి గదికి తీసుకువెళ్ళాడు.

'ఒరే పిల్లలూ! ఈయన మీ! కొత్త మాస్టారురా. ప్రభుత్వం మీకోసం ఇప్పుడు క్రొత్తరకం టీచర్లను వేసిందిరా. మన బళ్ళోనున్న పెద్ద సారులకు నెలకు రెండు మూడు వేలు జీతం ఇస్తే... ఈ క్రొత్త సారుకు నెలకు నాలుగు వందలే ఇస్తార్రా...'

'ఈ సారు చిన్న సారా సార్...' ఒక్క కుర్రవాడు లేచి అడిగాడు. పిల్లలందరూ గొల్లున నవ్వారు. హెడ్మాస్టరు కూడా వారితో శ్రుతి కలపటంతో పిల్లలు రెచ్చిపోయి కోలాహలంగా నవ్వారు. సత్యం సిగ్గుతో చితికి పొయ్యాడు. అవమానంతో దహించుకు పోయాడు. ఒక్కసారిగా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. హెడ్మాస్టర్ ప్రవర్తన మీద మనసు కుత కుత ఉడికి పోయింది. కానీ... ఏమీ చేయలేక తల వంచుకు నిలబడ్డాడు.

'సార్... మానాన్న కంటే కూడా తక్కువ సార్ ఈ చిన్నసారు...' ఓ అబ్బాయి లేచి అడిగాడు. ఆ అబ్బాయి ఆ స్కూల్ వాచ్‌మాన్ అప్పన్న కొడుకు. వాచ్‌మాన్ అప్పన్న ఆ బడికి ప్యూన్, గార్డనర్, స్వీపర్, వాచ్‌మాన్... అన్నీ, అప్పన్న జీతం వెయ్యి రూపాయల పైనే...!

'అంతే కదరా... మన ప్యూన్ అప్పన్నకు వెయ్యి పైనే ఇస్తారు... మరి మీ చిన్న సారుకు... నాలుగు వందలేగా...'

మళ్ళీ పిల్లలు పగలబడి నవ్వారు.

సత్యం హెడ్‌మాస్టర్ వంక నిశ్చేష్టుడై చూస్తుండి పోయాడు. చదువుకున్న అదీ చదువులు చెబుతున్న ఉపాధ్యాయులలో కూడా ఇంతటి నీచ మనస్తత్వం గల వాళ్ళుంటారంటే... సత్యానికి ఆశ్చర్యంగా ఉంది.

ఒక్క హెడ్మాస్టర్ నుంచేకాక సాటి ఉపాధ్యాయుల నుండి కూడా సత్యం ఎన్నో అవమానాలను, ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. ఈ రెండు సంవత్సరాల కాలంలో సత్యం ఓ మనసున్న మనిషిగా ఎన్నోమార్లు చచ్చిపోయాడు. ఓ ప్రభుత్వ ఉద్యోగిగా మరెన్నోసార్లు అవమానంతో నిశ్శబ్దంగా నిలువునా దహించుక పోయాడు.

ప్రత్యేక ఉపాధ్యాయునిగా రెండు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్నా... రెగ్యులర్ టీచర్‌గా ప్రమోషన్ రాలేదు సత్యానికి. ఒక్క సత్యమే కాదు... వేలాది మంది అలానే బ్రతుకీడుస్తున్నారు. చాలీ చాలని జీతంతో... నిరాశనూ, నిస్పృహనూ మోసుకుంటూ. ఎక్కడో కేవలం కొన్ని పదుల మందిని మాత్రం రెగ్యులర్ టీచర్స్‌గా ప్రమోట్ చేశారు... ప్రభుత్వ ప్రచారం కోసం.

ఠంగ్... ఠంగ్...


రెండు గంటలు కొట్టాడు ప్యూన్ అప్పన్న. విద్యార్థులకు ఓ పదిహేను నిమిషాల విరామం...

సత్యం మాస్టారు క్లాసురూమ్‌లో నుండి బయటకు వచ్చాడు. తలంతా దిమ్ముగా ఉంది. ఎప్పుడో తప్ప ఇంటర్వెల్‌లో స్టాఫ్‌రూమ్‌కేసి పోడు సత్యం. కారణం... అక్కడి ఉపాధ్యాయుల్లో ఎవరో ఒకరు తన గుండెలకు తాకేలా సూటిగా మాటల ఈటెల్ని నేర్పుగా విసరగలరు. స్కూలు ఆవరణ బయట ఓ చిన్న టీ హోటలుంది. టీ త్రాగుదామని అటు నడిచాడు సత్యం.

"ఇదిగో సత్యం... విన్నేనయ్యా... పిలుస్తున్నా అలా వినిపించుకోకుండా పోతావేం... టీ త్రాపించమని అడగనులేవయ్యా బాబూ..." శంకరరావు మాస్టారు వడివడిగా వచ్చి సత్యాన్ని కలిశాడు.

"సారీ సర్... గమనించలేదు... రండి టీ త్రాగు దాం..."

"నీతో ఖర్చు పెట్టించటం పాపం గదయ్యా... అసలే నీ కొచ్చేదెంత? పైగా ఇలా టీ కాఫీలకు ఆ కాస్తంతా ఖర్చు చేయిస్తే...' శంకరం గారి



■ ఖర్చీఫ్

"ఈ రోజు పేపర్‌లో వార్తని చూశావా?" అడిగాడు గిరిని బాబు.

"లేదు... ఏముంది పేపర్లో!"

"మన మంత్రిగారు విమానమెక్కుతూ సీట్లు దొరకవని కిటికీలో నుండి సీటు మీద కర్చీఫ్ వేసాడట!

ఎస్. వెంకట్, (భద్రాచలం)

మాటలు ములుకుల్లా సత్యం హృదయంలో గుచ్చుకుంటున్నాయి.

హూ... పైకి సానుభూతి... ఆ సానుభూతి వెనుక అవహేళన...

'అవునోయ్ సత్యం... ఆ మధ్య ఏదైనా ఇల్లు చూడమన్నావుకదా కాపురానికి. మొన్ననే మా వీధిలో ఓ ఇల్లు ఖాళీ అయ్యింది. చూద్దామా. అయినా ఎన్నేళ్ళిలా బలవంతపు బ్రహ్మచర్యం... ఆ అమ్మాయి అక్కడ, నువ్విక్కడ. పెళ్ళయిన కొత్తల్లోనే ఆడపిల్లనలా పుట్టింట్లోనే 'గాలికి' వదిలెయ్యటంతో ఎంతైనా ప్రమాద ముందోయ్...' సత్యం ఇప్పించిన టీని ఆనందంగా చప్పరిస్తూ శంకరరావుగారు సత్యం వ్యక్తిగత జీవితంలోకి రాకెట్‌స్పీడుతో చొచ్చుకు పోతున్నాడు.

అవును, సత్యం కాపురం పెట్టటానికి తగిన అద్దె ఇల్లు గురించి ఓ నాలుగునెలల క్రిందట శంకరంగారిని సలహా అడిగాడు. సత్యానికి పెళ్ళయి అప్పటికే ఓ సంవత్సరం గడిచిందాయే మరి! అయినా ఈ గొర్రెతోక ఉద్యోగంతో సంసారమంటూ పెడితే అద్దె ఇంటికి ఏమివ్వాలి?... పాలు పెరుగు మాటేమిటి? ఇంటికి వెచ్చాల మాటేమిటి? వంట చెరుకు మాటేమిటి?... అన్నీ సమస్యలే. ప్రతి సమస్యకూ పరిష్కారం డబ్బే... ఒంటరి పక్షికి తనకే బొటా బొటీగా సరిపోతుంది జీతం... మరలాంటప్పుడు భార్యను కాపురానికి తీసుకువస్తే...?!

అందుకే సత్యం కాపురం ప్రతిపాదన విరమించుకున్నాడు.

కానీ... ఓ నెల్రక్రిందట సత్యం అత్తారింటికి వెళ్ళాడు భార్యను చూద్దామని, ఆ రాత్రి సత్యంభార్య సత్యాన్ని చూసి చిన్నపిల్లలా బావురుమని ఏడ్చింది. సత్యం గుండెలు గుభేలుమన్నాయి ఏం జరిగిందోనని.

'ఏమండీ! ఇంక నేనిక్కడ ఉండలేనండీ... ఇప్పటికే మన పెళ్ళయి సంవత్సరం గడిచింది. చుట్టు పక్కలనున్న అమ్మలక్కలంతా నన్ను వదిలి పెట్టారనీ... అందుకే కాపురానికి తీసుకుపోవటం లేదనీ... మీరు మళ్ళీ పెళ్ళి చేసుకోబోతున్నారని... ఇలా రకరకాలుగా వ్యాఖ్యానిస్తూ నన్ను చిత్రవధ చేస్తున్నారండీ... ఏమండీ... మంచి ఇల్లు దొరకకున్నా ఫరవాలేదు. ఏ ఇల్లయినా సర్దుకుందామండీ... దయచేసి నన్ను ముందు ఈ నరకాన్నుండి బయట పడ వేయండి...'

సత్యం మనసు కరిగి కన్నీరయ్యింది.

మళ్ళీ రెండునెలలు గడిచాయి. అందుకే సత్యం మామగారు ఈ రోజు మళ్ళీ ఉత్తరం రాశారు. అమ్మాయిని వెంటనే కాపురానికి తీసుకు వెళ్ళమని...

"సర్... సాయంకాలం ఆ ఇల్లు చూద్దాం రండి..." ఇద్దరూ లేచారు.

తంగ్... అప్పన్న బళ్ళో గంట కొట్టాడు.

పిల్లలకు రకరకాల పనులు పురమాయించి... కిటికీలో నుండి శూన్యాన్ని చూస్తూ కూర్చున్నాడు సత్యం. మనసంతా దిగులుగా, చీదరగా ఉంది. ఉత్సాహం, హుషారు, ఆనందం... అన్న పదాలకు అర్థాలే మరిచిపోయాడు సత్యం. ఈ మధ్య కాలంలో, ఎప్పుడూ ఏదో దిగులు, ఏదో అశాంతి.

రెండు నెలల క్రిందట విత్తనాల కోసం... అర్జంట్ అంటే రెండు వందలు పంపాడు సత్యం... తన జీతంలోంచి కాదు, అప్పు చేసి. అడపాదడపా తండ్రి డబ్బుకోసం ఉత్తరం వ్రాస్తుంటాడు. అలాంటప్పుడు ఎక్కడయినా అప్పు చెయ్యక తప్పేది కాదు సత్యానికి.

మళ్ళీ ఇప్పుడు పురుగు మందులు కొరకు రెండు వందలు పంపమన్నాడు తండ్రి.

రెండు వందలు!

జీతంలో సగం...!!

ఇప్పటికే చాలామంది టీచర్ల దగ్గర అప్పు తీసుకున్నాడు. అలా అప్పు తీసుకోవటం వలన తను వారి ముందు మరీ హీనమై పోతున్నాననీ తెలుసు... అయినా తప్పదు.

ఎప్పటికయినా ప్రమోషన్ రాక పోతుందా...!

ప్రత్యేక ఉపాధ్యాయుడి నుంచి ఉపాధ్యాయుడిని కాకపోతానా...!! సత్యానికి... ఒక్క సత్యానికే కాదు... ఇలాటి వేనవేల శాపగ్రస్తులందరికీ ఇదే ఆశ.

గార్డెన్‌లో చెట్లకు నీళ్ళు పోస్తున్న ప్యూన్ అప్పన్న సత్యం దృష్టిలో పడ్డాడు. మనసులోని ఒక సమస్యకు తాత్కాలికంగా సమాధానం దొరికినట్లయ్యింది.

గణ గణ గణ... బడి గంట మ్రోగింది.

సత్యం తరగతి గది నుండి బయటకు వచ్చాడు. పిల్లలు ఆనందంగా కేరింతలు కొడుతూ ఇళ్ళకు పోతున్నారు... ఎంత ఆనందమో!

"అప్పన్నా...!

"సార్ పిలిచారా..." వినయంగా దగ్గరకు వచ్చాడు. అప్పన్నలో ఎంత వినయం... మరెంతో కార్యదీక్ష. సత్యం ఆ బడికంతటికీ అప్పన్నలో మాత్రమే మనసున్న మనిషిని చూశాడు.

'ఓ చిన్న సాయం చెయ్యగలవా... డబ్బుకు చాలా ఇబ్బందిగా ఉందంటూ ఓ రెండు వందలు తప్పక పంపమని ఉత్తరం వ్రాశాడు నాన్న... అప్పన్నా నీవిప్పుడు సర్దుతే జీతాల రోజే తిరిగి ఇచ్చెయ్యగలను... దయచేసి సర్దగలవా అప్పన్నా..." అడుగుతున్నంత సేపూ సత్యం

## వస్త్రధారణలో రికార్డు

ఒకే సినిమాలో హీరో హీరోయిన్లకు అధిక సంఖ్యలో డ్రెస్‌లు వాడటమనేది హిందీ చిత్ర నిర్మాణాలలో ప్రారంభమై పోటాపోటీలు పెరిగాయన్న సంగతి తెలిసిందే! గతంలో మాధురీ దీక్షిత్ 'దిల్ తేరా ఆషిక్' చిత్రంలో 42 కాస్ట్యూమ్స్, శ్రీదేవి 'లంహే'లో 60, 'చాందిని' లో 65 కాస్ట్యూమ్స్, రేఖ 'ఘర్'లో 42 డ్రెస్‌లు వేసి ప్రేక్షక మహాశయులను తన్మయత్వ పరచగా, ఆ రికార్డులన్నిటినీ బద్దలు కొట్టిన ఘనత ప్రస్తుతం జుహీచావ్లాకు దక్కింది.



జుహీచావ్లా 'దార్' సినిమాలో వీలయినంత ఎక్కువ సంఖ్యలో అంటే 70 కాస్ట్యూమ్స్ ధరించి ప్రేక్షకుల్ని ఉక్కిరిబిక్కిరి చేసి ఓ కొత్త రికార్డు సృష్టించింది. నటనాపరమైన విలువలు ఎలా ఉన్నా, కనీసం కాస్ట్యూమ్స్, హెయిర్ స్టైయిల్స్, అవుట్ డోర్ షూటింగ్స్ విషయాలలోనైనా ఘనత సాధిస్తున్న మన భారతీయ సినిమా ప్రగతికి జేజేలు పలుకుదామా?



**అత్తగారు వస్తోందని**

"నెల నెలా కొనే దోమల మందు ఈనెల తీసుకోలేదేం సార్..." షాపువాడు ప్రశ్నించాడు సుబ్బారావుని.

"ఏం లేదోయ్... ఈ నెల మా అత్తగారొస్తుంటేను... తీసుకోలేదు!"

యం.డి. ముతహార్, (ఖమ్మం)

## చవులూరించే సమయం



**1960** దశకంలోని 'ఫ్రీడం అండ్ ఫ్లెయిర్' సంస్థచే ప్రభావితమైన 'లండన్ ఫ్యాషన్ వీక్' వారు మోడలింగ్‌లో కొత్తపుంతలు తొక్కారు. కొంతమంది విఖ్యాత బ్రిటిష్ డిజైనర్లు పారిస్, మిలన్‌లకు తరలివెళ్ళినా, బ్రిటన్‌లో ఫ్యాషన్ల రంగం నిత్యనూతనత్వాన్ని సంతరించుకున్నది.

వేస్ట్‌కోట్‌ల మీద జాకెట్‌తో కలిసిఉన్న స్వచ్ఛమైన జరీతో ట్రౌజర్ సూట్‌ను రూపొందించిన డిజైనర్ పేరు కరోలిన్ ఛార్లెస్. మరో డిజైనర్ డేవిడ్ ఫైడర్ తన సృజనాత్మక కళకు మరిన్ని మెరుగులు పెట్టి, అందచందాలను జోడించాడు. వీరిరువురూ బ్రిటన్ ఫ్యాషన్ల రంగానికి అంతర్జాతీయ ఖ్యాతిని సంపాదించి పెడుతున్నారు. ○

గొంతులో ఏదో లజ్జ, మరేదో న్యూనతాభావం.

''అట్లాగే సార్... సాయంత్రం మీ గదికి తెచ్చిస్తాను...''

''హమ్మయ్య''... సత్యం కళ్ళ నిండా అప్పన్న పట్ల కృతజ్ఞత.

ఆ సాయంకాలం...

శంకరరావు మాస్టారు చెప్పిన ఇల్లు చూశాడు. రెండు గదుల ఇల్లు. ఫరవాలేదు... ఇల్లు చిన్నగా ఉన్నా వసతిగా ఉంది. సత్యానికి బాగా నచ్చింది.

''అద్దెంతండీ...''

''రెండు వందలు...''

''ఆ''... సత్యం నోరు వెళ్ళబెట్టాడు. 'అంటే నా జీతంలో సగమన్నమాట... అద్దెకే సగజీతం పోతే... ఆ మిగిలిన సగంలో ఇద్దరం బ్రతకటం ఎలా...''!?

సత్యం ఓ వారం రోజులపాటు ఇంటికోసం ఊరంతా గాలించాడు.

ఆ గ్రామం ఈ మధ్యే మండల ప్రధాన కేంద్రం కావడంతో కొన్ని కొత్త ఆఫీసులు, కొందరు కొత్త సిబ్బంది వచ్చారు. దాంతో అద్దెలు ఒక్కసారిగా రెండింతలు పెరిగాయి. కనీసం ఓ అరవై, డెబ్బయ్ రూపాయలలో ఓ చిన్న ఇల్లు దొరికినా ఎలాగో సర్దుకుందామని తెగ ప్రయత్నించాడు, కానీ... లాభం లేకపోయింది.

స్టాఫ్ రూంలో...

''ఏమయ్యా... ఇల్లు దొరకలేదా...?''

''అయినా మరీ అంత తక్కువ అద్దెలో ఎలా దొరుకుతుందయ్యా...''

''అలాగాకుండా ప్రభుత్వమువారే ఓ పనిచేసి ఉండాల్సింది. ఈ ప్రత్యేక ఉపాధ్యాయులు తమ జీతాలతో ఎలాగూ అద్దె ఇళ్ళల్లో కాపురాలు ఎప్పటికీ వెలగబెట్టలేరు కాబట్టి... స్కూలు కాంపౌండులోనే ఓ చిన్న గుడిసె వేయించి ఉచితంగా ఇచ్చి ఉండాల్సింది...!

ఆ ''విలువైన జోకుకు'' టీచర్లందరూ పగలబడి నవ్వారు.

సత్యం మళ్ళీ మళ్ళీ మనిషిగా చచ్చాడు.

ఆ సాయంకాలం...

సత్యం నిరాశగా తలవంచుకుని స్కూల్ ఆవరణ దాటుతున్నప్పుడు 'సార్' అన్న పిలుపు విని తలెత్తాడు.

ఎదురుగుండా వినయంగా, ప్రేమగా ప్యూన్ అప్పన్న.

''సార్... మీరేమీ అనుకోక పోతే నాదో చిన్న మాట...''

''చెప్పు అప్పన్నా ఫరవాలేదు...''

''సార్... మీరు ఓ వారం, పదిరోజుల్నుండి అద్దె ఇంటికోసం ఎంతో తిప్పలు పడుతున్నారు కదా సార్...''

''అవును అప్పన్నా... వెదుకుతూనే ఉన్నా...''

''సార్... మీరు మరోలా అనుకోకపోతే... మా ఇంట్లో ఉండండి సార్... నాకు మరో కొట్టం ఉంది... నేను ఆ కొట్టంలోకి మారిపోతాను... అద్దె ఇంతని చెప్పను సార్...'' మీ ఇష్టం వచ్చినంత ఇవ్వండి. అమ్మగారిని కాపురానికి తెచ్చుకోండి సార్. మీరీ మధ్య మరీ దిగులుగా కనిపిస్తున్నారు... మిమ్మల్నిలా చూడలేకున్నాను సార్...''

అప్పన్న మాటలకు సత్యం కదిలిపోయాడు. అప్పన్న చూపిస్తున్న ఆప్యాయతకు సత్యం మనసు ఆర్ద్రమయ్యింది. అప్పన్న మాటల్లో ఓ క్రొత్త అర్థమూ, గమ్యము కూడా స్ఫురించాయి సత్యానికి.

'వెయ్యిరూపాయలపైనే సంపాదిస్తున్న అప్పన్నే... సొంత ఇల్లు వదిలి కొట్టంలోకి మారిపోవటానికి సిద్ధంగా ఉంటే... హు... తనకు చేతకాకున్నా ఇంకా ఎందుకిలా అద్దెఇళ్లే కావాలని మూర్ఖంగా అనుకుంటున్నాడు. తను ఈ ఉద్యోగం కాని ఉద్యోగంలో చేరినప్పట్నుండి పొందిన, పొందుతున్న అవమానాల ముందు ఓ గుడిసెలో కాపురముండటం పెద్ద అవమానమూ కాదు... అపరాధం అంతకన్నా కాదు...'

'సత్యం ఓ స్థిరమైన నిర్ణయానికి వచ్చాడు.

'అప్పన్నా... నీ మనసు నిజంగా నవనీతం. చదువులేకున్నా నీలోనున్న సంస్కారానికి... కృతజ్ఞతలు చెప్పుకోవటానికి కూడా నాకు మాటలు రావటం లేదు అప్పన్నా...' సత్యం కంఠం బొంగురు పోయి, కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

''అప్పన్నా! నీ మాట కాదను... కానీ నాదో చిన్న షరతు...''

''చెప్పండి సార్...''

''అప్పన్నా! నీవు నీ ఇంట్లోనే ఉండు... నేనే కొట్టంలో ఉంటాను...''

''మీరా సార్... కొట్టంలోకి...'' అప్పన్న ఆశ్చర్యంతో నోరు వెళ్ళబెట్టాడు.

''అవును అప్పన్నా... సార్‌గా మారిం తర్వాత కొట్టంలో నుండి ఇంట్లోకి మారతాను... ప్రస్తుతానికి ''చిన్న సారు''నే కదా... నీ కొట్టం చాలు...''

''సార్...''

''కాదు... చిన్న సార్''

అప్పన్న ఆర్ద్రంగా సత్యాన్నే చూస్తూ తలాడించాడు. సత్యం మాస్టారులో అప్పన్నకు తన తమ్ముడు కన్పిస్తాడు. అప్పన్న తమ్ముడు పుల్లన్న అష్టకష్టాలు పడి ఎమ్మే.బి.యిడి చదివి... ఎక్కడో రెండువందల కిలోమీటర్ల దూరంలో... ఇలానే... సరిగ్గా ఇలానే ప్రత్యేక ఉపాధ్యాయునిగా నిరంతర జీవన సమరం చేస్తూ...

ఆ సాయంత్రం...

'మరో రెండేళ్ళలో ప్రత్యేక ఉపాధ్యాయులందర్నీ క్రమబద్ధం చెయ్యటానికి ప్రభుత్వం వారంగీకరించారు. తొలి విడతగా ఓ వంద మందిని వచ్చే నెలలో క్రమబద్ధం చేస్తారు... 'రేడియో ప్రాంతీయ వార్తలు ప్రభుత్వం వారి ఉదార హృదయాన్ని వివరిస్తున్నాయి.

వేలాది మంది నిరుద్యోగులలో నుండి ఓ వందమంది ఉద్యోగులుగా పదోన్నతి పొందబోతున్నారట!

మిగిలిన వారు కేవలం ఇంకా రెండేళ్ళు మాత్రమే నిరీక్షించాలట!!

ఈ మధ్యకాలంలో మరింత మంది నిరుద్యోగులకు చిరుద్యోగులుగా పరిణామం!!

ఆ చిరుద్యోగులు ఉద్యోగులుగా మారటానికి సుదీర్ఘ నిరీక్షణం!!!

ఓ ప్రత్యేక ఉపాధ్యాయులనబడే శాపగ్రస్తులారా! మీ శాపవిముక్తికి మీరింకా ఎన్నాళ్ళిలా... కాదు కాదు ఎన్నేళ్ళిలా మౌన తపస్సు చేస్తారు...?! ○